




# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఏప్రిల్ 25 2025 | సంపుటి :0 | సంచిక :193 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం



వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక



ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము.

## కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

2లో

ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు.

పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది.

మిగతా 2లో

# పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు



ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

భూభారతితో పారదర్శక విధానం

దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం

అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం



గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని..

మిగతా 2లో

# తెలంగాణలో ముదురుతున్న ఎండలు



మిగతా 2లో

## వరంగల్‌లో 14 మంది మావోయిస్టుల లొంగుబాటు



2లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్.. 1000 మంది మావోయిస్టులను చుట్టుముట్టిన 20వేల బలగాలు..!



2లో

## అఖిలపక్ష భేటీకి అన్ని పార్టీలను ఆహ్వానించాలి: అసదుద్దీన్ ఒవైసీ



మిగతా 2లో

# 26న జిల్లా సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ ఎంపిక

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 26న జడ్.పి.హెచ్.ఎస్ కల్లెడ పాఠశాల మైదానంలో నిజామాబాద్ జిల్లా సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ ఎంపికలు నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు,ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ లు తెలియజేశారు.ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 8 గంటలకు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు.ఎంపికలో ప్రతిభ నైపుణ్యం కనబడచిన క్రీడాకారులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి ఆదిలాబాద్ జిల్లా లో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు.ఇతర వివరాలకు కోశాధికారి గట్టడి రాజేష్ కు 9642535535, 9440441757 సంప్రదించాలని కోరారు

# కేజీబీవి పాఠశాల,జూనియర్ కళాశాలలో బాలికల నుండి దరఖాస్తుల ఆహ్వానం




కరపత్రం ప్రతినిధి ,ఏర్గట్ల,ఏప్రిల్ 24 : మండల కేంద్రం ఏర్గట్లలోని కేజీబీవి పాఠశాలలో నూతనంగా జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు కేజీబీవి ఎస్ వో సుంకరి సంధ్యా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26సంవత్సరం నికి ఎంపీసి, బైపిసి గ్రూప్ ల తరగతులు ప్రారంభం కానున్నాట్లు,పదవ తరగతిలో పాసైనా బాలికలు మెమోతో పాటు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రములు, ఒక సెట్టు జిరాక్స్ లతో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.అంతే గాకుండా ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సిట్ల కోసం బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

కరపత్రం ప్రతినిధి ఏర్గట్ల,ఏప్రిల్ 24 : మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పేకాట స్థావరంపై గురువారం రోజున పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.ఎస్సై బి.రాము తెలిపిన వివరాల ప్రకారం..గుమ్మిర్యాల్ గ్రామ శివారులో పేకాట ఆడుతుండగా నల్గురు వ్యక్తులను పట్టుకున్నామని,వారి వద్ద నుండి పదకొండు వందల యేనబై రూపాయలు,నాలుగు సెల్ ఫోన్లు,52 పేక ముక్కలను స్వాధీనపరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మైనార్టీ నాయకులు ఏక్బాల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ సురేష్ షెత్కర్





కరపత్రం ప్రతినిధి బాన్సువాడ ఏప్రిల్ 24 బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు ఏక్బాల్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎంపీ సురేష్ షట్కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి అండగా ఉంటానని అధైర్యపడవద్దని ఏక్బాల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్, నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, మంత్రి గణేష్, కమ్మ సత్యనారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 35వ డివిజన్ లో రజతోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



నగరంలోని నాందేవ్ వాడ లోని 35 వ డివిసన్ లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మాజీ అధ్యక్షులు కరిపే రాజు ఆధ్వర్యంలో జెండా దిమ్మెకు రంగులు వేసి రజతోత్సవ కార్యక్రమానికి ముస్తాబుకు ఏర్పాట్లు చేశారు.ఈ నెల 27 వ తేదీన వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరగబోయే బహిరంగ సభను తెలంగాణ లోని ప్రజలందరూ లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ప్రస్తుతం తెలంగాణలో ఓటుకు నోటు కేసులో ప్రత్యక్షంగా డబ్బుసంచితో దొరికిన రేవంత్ రెడ్డి అమలుకాని హామీలిచ్చి ప్రజలను అరిగోస పెడుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనను తెలంగాణ ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,ప్రమీల,బాబాన్న,నరేష్,రవి,శివ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు.

భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

# అఖిలపక్ష భేటీకి అన్ని పార్టీలను ఆహ్వానించాలి: అసదుద్దీన్ ఒవైసీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ భేటీపై బుధవారం రాత్రి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో మాట్లాడానని, ఐదు నుంచి 10 ఎంపీలున్న పార్టీలతో భేటీ యోచన ఉన్నట్లు చెప్పారని అన్నారు. “ తక్కువ ఎంపీలున్న పార్టీలను ఎందుకు ఆహ్వానించరని అడిగా. అందర్నీ పిలిస్తే భేటీకి ఎక్కువ సమయం పడుతుందని చెప్పారు.

ఇది కేవలం భాజపా లేదా ఇతర పార్టీల అంతర్గత భేటీ కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అఖిలపక్ష భేటీ అనే గట్టి సందేశం ఇవ్వాలి. అఖిలపక్షాల సూచనలకు ప్రధాని మరో గంట సమయం కేటాయించలేరా? మీ సొంత పార్టీకి పూర్తి మెజార్టీ లేదు. ఇది కేవలం రాజకీయ అంశం కాదు.. జాతీయ సమస్య. నిజమైన అఖిలపక్ష భేటీ నిర్వహించాలని మోదీని కోరుతున్నా. పార్లమెంట్‌లో ఎంపీలున్న అన్ని పార్టీలను భేటీకి ఆహ్వానించాలి” అని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

# వరంగల్‌లో 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

వరంగల్: వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడారు. “రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం” అని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్.. 1000 మంది మావోయిస్టులను చుట్టుముట్టిన 20వేల బలగాలు..!

మొదటి పేజీ తరువాయి



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద యాంటీ-నక్సల్ ఆపరేషన్ కొనసాగుతోంది. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గురువారం ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు.

గాలింపు చర్యల్లో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులతో పాటు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు. 48 గంటలుగా ఈ కూంబింగ్ కొనసాగుతోంది. మందుపాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా ప్రకటించారు. ప్రజలెవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతోంది. బుధవారం నాటికి 3 వేల మందితో కూంబింగ్ చేపట్టగా.. గురువారం ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. దీంతో ఈ 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. అయితే, భద్రతా బలగాల సంఖ్య 20వేల వరకు ఉంటుందని పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. బస్తర్, అబూజ్‌బడ్ దండకారణ్యంపై హిడ్మాకు పూర్తి అవగాహన ఉంది. అతడి టార్గెట్‌గానే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు సమాచారం. హిడ్మాతో పాటు మావోయిస్టు బెటాలియన్ చీఫ్ దేవాను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది.

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను

ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు.

# కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

మొదటి పేజీ తరువాయి


## ఉగ్రదాడితో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు

పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. పర్యాటకులంతా పహల్గాం నుంచి తిరిగి వెళ్లిపోయారు. పలువురు స్థానికులు కూడా సురక్షిత ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. దాంతో అక్కడి దుకాణాలు, హోటళ్లు మూతపడ్డాయి. దాంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము బతికేదెలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితి తమకు గతంలో ఎన్నడూ ఎదురుకాలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, గత మంగళవారం మధ్యాహ్నం ఐదుగురు ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. విహారయాత్రకు వచ్చిన మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. అనంతరం తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# తెలంగాణలో ముదురుతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

## సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు



తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## జీహాదీల చేతుల్లో చనిపోయిన హిందువులకు

# మెట్టుపల్లి ఎబివిపి నివాళులు

**అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్టుపల్లి**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎ. బి. వి. పి) మెట్టుపల్లి శాఖ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి నిరసిస్తూ స్థానిక పాత బస్టాండ్ "శాస్త్రి చౌరస్తా" వద్ద నివాళులర్పిస్తూ, నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి మంగళపల్లి మారుతి మాట్లాడుతూ పర్యటకులే లక్ష్యంగా జమ్ము కాశ్మీర్లో టెర్రరిస్టులు ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడుగుతూ కాల్పులు జరిపి అతి కిరాతకంగా చంపేశారు. ప్రశాంతంగా మారిన కాశ్మీర్లో ఉగ్రవాదులు చొరబడి 27 మందికి పైగా హిందువుల ప్రాణాలు తీశారు మృతుల్లో హనీమూన్ కి వచ్చిన దంపతులు ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఉగ్రవాదులను వదిలిపెట్టకుండా ఉగ్రవాదాన్ని హతమార్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎల్లప్పుడూ సెక్యులర్ అని చెప్పుకోబడే మేధావులు, రాజకీయ నాయకులు, ఈ సంఘటనపై ఎందుకు నోరు తెరవట్లేదని ప్రశ్నించారు.

**ఇకనైనా హిందువులు మేలుకోవాలని వారు అన్నారు**

ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి పట్టణ కార్యదర్శి మంగళపల్లి మారుతి. ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ జక్కం రామ్ చరణ్. కలికోట ప్రణీత్.బిట్టు, అంజి, లక్కీ, దత్తు, చరణ్, యశ్వంత్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది







**- జగిత్యాల జిల్లా భిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్టుపల్లి**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సకలజనులతో పాటు జర్నలిస్టులు చేసిన కృషిని, పనితీరును ఎప్పటికి మరవరానిదని, రాష్ట్రము ఏర్పాటులో వారి పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ అన్నారు.గురువారం మెట్ పల్లి పట్టణంలోని ఆర్.బి సమావేశ మందిరంలో భిఆర్ఎస్ పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 25సంవత్సరాలుగా మీడియా ప్రతినిధులు, స్థానిక రిపోర్టర్లు తమకు వెన్నుదన్నుగా ఉన్నారని, ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలవడంలో తమదైన పాత్ర పోషించి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని అన్నారు.ఎప్పటికీ వారి సేవలను మరువమని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తోపాటు సకలజనుల సమ్మెలో రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ఎనలేని కృషికి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉద్యమాన్ని ప్రతినిత్యం ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా చూపించి తమదైన భూమికను పోషించారని వ్యాఖ్యానించారు.

**నియోజక వర్గ అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం తప్పనిసరి.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మీడియా ప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఉపయోగపడే వార్తలను సేకరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించిన వారు అవుతారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వ్యాఖ్యానించారు.అనంతరం వరంగల్ లో 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ సభకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,మెట్ పల్లి, ఇబ్రహింపట్నం, మల్లాపూర్, మెట్ పల్లి రూరల్ రిపోర్టర్ లు పాల్గొన్నారు.

## పహల్గాం మృత హిందువులకు

# కన్నీటి నివాళు

**- ఇబ్రహింపట్నం మండలం లో కొవ్వొత్తులతో ర్యాలీలు**

**అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్టుపల్లి**




పహల్గాం ఘటనకు ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు యువకులు కన్నీటి నివాళులు అర్పించారు.గురువారం ఇబ్రహింపట్నం మండలంలోనివేములకుర్తి, ఇబ్రహింపట్నం, ఎర్దండి, వర్షకొండ, గోదూర్ గ్రామలలోని ప్రజలు కాశ్మీర్ పహల్గాం లో జీహాదీల చేతుల్లో మృతి చెందిన అమాయక హిందూ పర్యాటకుల మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతు కుల,మత ప్రాంతం బేధం లేకుండా అన్నదమ్ముళ్ల కలిసి మెలుగుతున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకం అని అందరూ నినదించారు. సామాన్యులను చుట్టుముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామనుకోవడం అసమర్థుల చర్య, అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లో ఉద్రేకం రగిల్చింది.జమ్ము కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ జీహాదీ ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, యువకులు,విద్యార్థులు, పలు యువజన సంఘాలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వంట నష్టం పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్టుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బ,బర్దిపుర్ గ్రామలలో ఇబ్రహిపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారులు గురువారం నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా నాలుగు రోజుల క్రితం వీచిన వడగండ్ల వర్షం కు నష్టపోయిన వరి,నువ్వు, మామిడి, సజ్జ తదితర పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టపోయిన పంటల వివరాలు నమోదు చెసుకున్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

## తెలంగాణ తెస్తా అని చెప్పారు .తెచ్చారు

### మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్ ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసమే ఆవిర్భవించిన పార్టీ ఈ నెల 27 తో 25 సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది
..రజతోత్సవ సభకు ఎల్కతుర్తి లో ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి
...ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి
...రవాణా ,పార్కింగ్ ఏర్పాట్లలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాం
..సభా స్థలికి పార్కింగ్ కు దూరం పెద్దగా లేదు ..నేరుగా సభా స్థలికి చేరుకోవచ్చు
..గత అనుభవాల నేపథ్యంలో ఏర్పాట్లలో మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నాం
..2001 ,ఏప్రిల్ 27 న టీ ఆర్ ఎస్ ఆవిర్భావం సందర్భంగా కేసీఆర్ ఏవైతే చెప్పారో వాటిని అమలు చేశారు
...తెలంగాణ తెస్తా అని చెప్పారు .తెచ్చారు
..వచ్చిన తెలంగాణ ను గొప్పగా అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు .దానికి తగ్గట్టే అభ్జివృద్ధి చేశారు
..మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది
..ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం తో ఉన్నారు
...సభకు లక్షలాదిగా జనం తరలి వస్తారు
..కేసీఆర్ సందేశం కోసం యావత్ తెలంగాణ ఎదురు చూస్తోంది
...ఎల్కతుర్తికి వెళ్ళడానికి మంచి జాతీయ రహదారులున్నాయి .రవాణా కు ఎలాంటి ఇబ్బంది లేదు
...27 న జరిగే సభ రాష్ట్రానికి దిశ దశ చూపుతుంది
...గత సభలకు ధీటుగా ఈ సభ జరుగుతుంది
..ప్రజల్లో జోష్ కనిపిస్తోంది
..మూడు వేల ఆర్టీసీ బస్సులను బుక్ చేశాం .వందలాదిగా ప్రైవేటు వాహనాల్లో కూడా జనం వస్తారు
...ఉగ్రవాదం వికృత రూపం ఏమిటో పహల్గామ్ ఘటన తో రుజువైంది
..మతం పేరు అడిగి మరీ చంపడం మరీ దారుణం
..అమాయకులను మతం పేరిట చంపడం అత్యంత విషాద కరం
...ఈ ఘటనను బీ ఆర్ ఎస్ ఇప్పటికే తీవ్రంగా ఖండించింది
..పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తోంది
..ఉగ్రవాదుల చర్యల వల్ల సామాన్య కాశ్మీర్ ప్రజలకు తీవ్రంగా నష్టం కలిగించింది
...సామాన్య కాశ్మీర్ ప్రజలెవ్వరూ ఉగ్రవాదుల చర్యలను సమర్ధించడం లేదు
...కాశ్మీర్ కు గతం లో అఖిల పక్ష బృందం వెళ్ళినపుడు బీ ఆర్ ఎస్ పక్షాన నేను వెళ్ళాను
...యూపీఏ హయం లో ముంబై లో జరిగిన ఉగ్రవాద ఘటన నేపథ్యం లో అప్పటి ప్రభుత్వానికి దేశ భద్రత విషయం లో పూర్తి మద్దతు ఇచ్చాము
...ఇపుడు కూడా దేశ భద్రత విషయం లో కేంద్రప్రభుత్వం ఏ చర్య తీసుకున్న బీ ఆర్ ఎస్ మద్దతు ఇస్తుంది
...దేశ భద్రత విషయం లో రాజకీయాలు మంచివి కావు
(ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ నేతలు పి .శశిధర్ రెడ్డి ,పల్లె రవికుమార్ ,పట్నం మాణిక్యం ,సి .కళ్యాణ్ రావు పాల్గొన్నారు )

## జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**


వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.



గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు.
వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెలింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము, ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు. పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

- పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ
- ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి,
- పల్లె రవికుమార్ గౌడ్,కిషోర్ గౌడ్,ఫయాజ్,కేసీఆర్ సేవా దళ్ అధ్యక్షుడు అమీర్ అలీ
- ఎల్.రమణ




**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలనితెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా కేసీఆర్ పార్టీని స్థాపించారనిజాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగాబహిరంగ సభ ఉండబోతుందిఎల్కతుర్తి బహిరంగ సభకు కేసీఆర్ సేవాదళం సభ్యులుపెద్దఎత్తున రావాలనిసమాజంలో అన్ని వర్గాలు రాష్ట్ర ప్రభుత్వం భాదితులుగా ఉన్నారుఉగ్రవాదుల దాడిని బిఆర్ఎస్ ఖండిస్తోందనిపహల్ గామ్ దాడిలో తెలుగు బిడ్డలు చనిపోయారుఉగ్రవాద దాడిలో మరణించిన వారి కుటుంబాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఏప్రిల్ 25 2025

# నిరుపేదలకు పాదరక్షల పంపిణీ




**కరపత్రం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ 24**




మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఎండల తీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా పేదలకు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని యాచకులకు పాదరక్షలు పంపిణీ చేయడం జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా అందిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అడగక ముందే 40జతల చెప్పులు అందించిన ఓటరికారి చిన్న బాలయ్య పెద్ద బాలయ్య ల కు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, పాత సంతోష్, పసుల శ్రీనివాస్ సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన సిపిఎం పార్టీ

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 24**



ఇల్లందకుంట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము ఈ సందర్భంగా మాట్లాడుతూ.లి జమ్ముకాశ్మీర్ లో అమాయక ప్రజల పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం హేయమైన చర్య అని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ మేరకు క్షతగాత్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని సిపిఎం పార్టీ ఆకాంక్షించింది. అత్యంత హేయమైన, హింసాత్మకమైన ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని. బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు. 'కాశ్మీర్‌లో అంతా బాగుంది..శాంతిభద్రతలను భేషుగ్గా పునరుద్ధరించాం' అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారమంటూ పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్ముకాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# భూ భారతి (కొత్త ఆర్. ఓ. ఆర్ చట్టం-2025) పై అవగాహనా సదస్సు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 24**




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో
తేది 25.04.2025 (శుక్రవారం) రోజున ఉదయం 10.30 గం!!లకు , జమ్మికుంట తహసీల్దార్- రమేష్ బాబు ఆధ్వర్యంలో భూ భారతి - కొత్త ఆర్. ఓ. ఆర్ చట్టం 2025 పై అవగాహనా కార్యక్రమం జరుగును.
ఇట్టి కార్యక్రమంలో

1. భూభారతి కీలక అంశాలు
2. రికార్డులో తప్పుల సవరణ
3. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ - మ్యూటేషన్
4. సాధ బైనామల క్రమబద్ధికరణ
5. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీ
6. అప్పీల్ వ్యవస్థ - రివిజన్ అధికారాలు
7. గ్రామ రెవెన్యూ రికార్ధుల అమలు
8. రికార్డుల నకలు పొందే విధానముల పై అవగాహనపరుస్తారు.

నాయబ్ తహసీల్దార్ కి ధరణి పోర్టల్ యందు పెండింగ్ దరఖాస్తులకు తిరిగి అర్జీ లు పెట్టుకోబడును. కావున సమస్త జమ్మికుంట మండల రైతులు, రైతు సంఘాలు, ఎన్జీవో లు, ప్రజా ప్రతినిధులు సకాలములో హాజరుకాగలరు. ఇట్టి సమాచారాన్ని తోటి రైతులకు కూడా తెలుపగలరని మండల వ్యవసాయ అధికారి కోరారు

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం.

**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు..**

**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక.**

పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు
భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం దక్కుతుందని,
ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి చేస్తామని
మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక బద్ధంగా జరుగుతుందని పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు తెలిపారు.

# మరోసారి తెరపైకి తెలంగాణ కొత్త సీఎస్

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వ కొత్త చీఫ్ సెక్రటరీ ఎవరనేదానిపై ఐఏఎస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా ఉన్న శాంతి కుమారి, ఏప్రిల్ 30 న పదవీ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో ఎవరు వస్తారన్నది ఆసక్తి రేపుతోంది. స్పెషల్ సీఎస్‌లుగా ఉన్న కొందరు ఐఏఎస్‌లు ఇప్పటి నుంచే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సీనియర్ ఐఏఎస్‌లతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన ఉన్నతాధికారులు ఈ పదవి కోసం పోటీ పడుతున్నారు. రేసులో జయేశ్ రంజన్,వికాస్ రాజ్, రామకృష్ణా రావు,శశాంక్ గోయల్ ముందు వరుసలో ఉన్నారు.వాస్తవానికి శాంతికుమారి,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సీఎస్‌గా నియమితుల య్యారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆమెను మారుస్తారనే ప్రచారం జరిగింది.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మార్పు లేకుండా.. శాంతి కుమారినే చీఫ్ సెక్రటరీగా కంటిన్యూ చేస్తూ వస్తోంది.1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన రామ కృష్ణారావు,ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ స్పెషల్ సీఎస్‌గా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండగా, ప్రభుత్వానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో ఆయన కీలకంగా వ్యవహ రించినట్లు పేరుంది. ఈయన వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపు తున్నట్లు తెలుస్తోంది.1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సీఎస్‌గా కొనసాగు తున్నారు. ఈయనపేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# ఆదివాసి ఎరుకల కులస్తులకు అండగా ఉంటాం..

**– తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కవితక్క తెలిపింది**

**కరపత్రం ప్రతినిధి ఎలుకతుర్తి ఏప్రిల్ 24**






బిఆర్ఎస్ పార్టీ రజతోఉత్సవ సభ పరిశీలన సందర్భంగా వరంగల్ మీదుగా ఎలుకతుర్తికి వచ్చిన కే కవితక్కని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఉమ్మడి వరంగల్ జిల్లా తరఫున ఆదివాసి ఎరుకల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ( నాంచారమ్మ ) ఎరుకల బుట్టను ఇచ్చి స్వాగతం పలికారు. కవితక్క ఆదివాసి ఎరుకల జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆదివాసి ఎరుకల జాతిని గుర్తించిన చరిత్ర ఉందని పేర్కొన్నారు.
కెసిఆర్ ప్రభుత్వంలోనే ఎరుకల కులస్తులకు ఆత్మగౌరవం దొరికిందని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎరుకల నాంచారమ్మకు గుర్తింపు వచ్చిందని తెలియజేశారు.
800 సంవత్సరాల క్రితం కాకతీయుల రాజులు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామాంజపురంలో నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయ పూర్వ వైభవం తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.
కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్ కేంద్రంగా ఎరుకల ఆత్మగౌరవ భవనంతో పాటు ఎరుకల ఎంపవర్మెంట్ పథకం అమలు చేశారని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎరుకల కులస్తుల కు సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు అందాయని తెలిపారు.
ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు కూడా ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం
ఎరకల జాతిని గుర్తించి ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎరుకల కులస్తులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేతిరి రాజశేఖర్, మానుపాటి రమేష్, ఓని సదానందం, మానుపాటి సురేందర్, బిజిలి ప్రశాంత్, రాజేష్, భూనాద్రి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ క్వారీ యాజమాని మనోజ్ రెడ్డి పై గుండెడు గ్రామ ప్రజల ఆగ్రహం - జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**కరపత్రం ప్రతినిధి కమలాపూర్ ఏప్రిల్ 24**



తేదీ: 23-04-2025
**స్థలం: గుండెడు గ్రామం, కమలాపూర్ మండలం, హన్మకొండ జిల్లా**
గుండెడు గ్రామ ప్రజలు అక్రమ క్వారీ యాజమాని మనోజ్ రెడ్డి చర్యలపై మండిపడుతూ, హన్మకొండ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు అందజేశారు. ఆయన గ్రామంలో నడుపుతున్న అక్రమ మైనింగ్, హామీల ఉల్లంఘన, పర్యావరణ విధ్వంసం వంటి అనేక అంశాలను ప్రజలు ప్రశ్నించారు.

**ప్రజలు చేసిన ఆరోపణల ప్రకారం:**

- గ్రామ దేవాలయాల కోసం రూ. 25 లక్షల సహాయాన్ని ఇవ్వాలని హామీ ఇచ్చిన మనోజ్ రెడ్డి, కేవలం రూ. 15 లక్షలకే పరిమితమయ్యాడు.
- క్వారీకి సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు నడుపుతూ, ప్రజల జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాడు.
- పర్యావరణానికి తీవ్ర హానీ జరుగుతుండగా, పంటలు, పశువులు మరియు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వాపోయారు.

**గ్రామస్థులు మూడు ప్రధాన డిమాండ్లు కలెక్టర్ కి వినతిగా తెలిపారు:**

1. మనోజ్ రెడ్డి పై కఠిన విచారణ మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.
2. గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని.
3. అక్రమంగా నడుస్తున్న క్వారీని తక్షణమే ఆపేయాలని కోరారు

7

# ఉగ్ర ముఠా దాడులను నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**





కాశ్మీర్ లోని పహల్గాం లోయలో ఉగ్రమూకల ఊచకోతను నిరసిస్తూ ఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు.ఈ మేరకు 3 మున్సిఫ్ కోర్ట్ లతో పాటు, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, అదనపు జిల్లా న్యాయస్థానంలో న్యాయ వాదులు విధులు బహిష్కరించటంతో కోర్ట్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. అనంతరం న్యాయవాదులు మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ నుంచి ఖని ప్రధాన చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయలో, దేశం లో అశాంతిని నెలకొల్పేందుకు కొన్ని దృష్ట శక్తుల పన్నాగాలను దేశ ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు. ఉగ్రవాద దాడుల్లో మృతిచెందిన 27 మంది అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్ లతో పాటు నాయకులు ఎండి.ఉమర్, ముచ్చకుర్తి కుమార్, ఎరుకల ప్రదీప్ కుమార్, రాగం శ్రీధర్, పులిపాక రాజ్ కుమార్, సబా తబస్సుం, పంగ శంకర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య, గొర్రె రమేష్, మేడ చక్రపాణి, చందాల శైలజ ,అరె మధు, కొసన శ్రీనివాసరావు, రంగు శ్రీనివాస్, శీతకారి చంద్రశేఖర్, రామటెంకి శ్రీనివాస్, జూపాక వెంకటేశ్వర్లు, చెలికల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మిర్రర్ పై సూసైడ్ నోట్ రాసి ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**– వరకట్నం వేధింపులే కారణం అంటున్న మృతురాలి కుటుంబీకులు**

**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జగిత్యాల ఏప్రిల్ 24**




జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపం లో ప్రసన్న లక్ష్మి (27) అనే వివాహిత గురువారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మ హత్య కు పాల్పడింది. మృతురాలికి రెండు సంవత్సరాల క్రితం వెల్గటూరు మండలం రామ్నూరు కు చెందిన తిరుపతితో వివాహం జరిగింది. భార్య భర్తలు ఇద్దరు బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కాగా వీరికి రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. అయితే కొద్దిరోజులుగా వరకట్నం కోసం అత్తింటి వారు వేదింపులకు పాల్పడుతుండటంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.